ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3
తమిళనాడు
TAMILNADU
సోమవారం 27 జనవరి 2025



ఘనంగా గణతంత్ర వేడుకలు

- సేవాపరులకు అవార్డుల ప్రదానం
- ఆకట్టుకున్న సైనిక, పోలీసుల కవాతు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న సీఎం స్టాలిన్

చెన్నై, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎళిలగమ్ భవనసముదాయం ఎదుట మెరీనాబీచ్ కామరాజర్‌సాలైలో భారత 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముందుగా త్రివిధ దళాల సభ్యులు, రాష్ట్ర పోలీసు శాఖలోని వివిధ విభాగాలు, కమెండో, మహిళా పోలీసు దళం సభ్యులు నిర్వహించిన కవాతు ప్రదర్శనలు, అనంతరం వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు, చివరగా శకటాల ఊరేగింపు చూపరులకు కనువిందు చేశాయి. ఈ వేడుకలకు గవర్నర్ ఆర్ఎన్ రవి సతీసమేతంగా హాజర య్యారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, మంత్రి వర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదివారం ఉదయం 7.52 గంటలకు రాగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ ఆర్ఎన్ రవి సతీమణి లక్ష్మీతో కలిసి ఉదయం 7.55 గంటలకు రాగా, స్టాలిన్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆ తరువాత స్టాలిన్ త్రివిధ దళాల ఉన్నతాధికారులను, డీజీపీ శంకర్‌జివాల్, నగర పోలీసు కమిషనర్ అరుణ్ తదితరులను పరిచయం చేసి ప్రత్యేక గ్యాలరీలో ఏర్పాటు చేసిన వేదికపైకి తీసుకుని వెళ్లారు. గవర్నర్ రవి, ముఖ్యమంత్రి స్టాలిన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎన్.మురుగానందం పతాక స్తంభం ప్రాంతానికి చేరుకున్న తరువాత ఉదయం 8 గంటలకు గవర్నర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆ సమయంలో హెలికాప్టర్ నుంచి పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా సైనిక, వైమానిక దళం, వాటి సంయుక్త బ్యాండ్ దళం కవాతు వరుసగా ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత త్రివిధ దళాల సభ్యులు కవాతు నిర్వహించారు. కేంద్ర రిజర్వు దళం, రాష్ట్ర ప్రత్యేక పోలీసు దళం, విపత్తుల నిర్వహణ బృందం, ప్రత్యేక కమెండోలు, రైల్వే రక్షణ దళం, మహిళా కమెండో దళం కవాతు ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. అటవీ శాఖ, అగ్నిమాపక శాఖ, ఎన్‌సీసీ విభాగం తదితర దళాలు వరుసగా కవాతు నిర్వహించాయి.



క్రీడా శాఖ శకటాన్ని తిలకిస్తున్న సీఎం, గవర్నర్ తదితరులు

త్రివిధ దళాధికారులతో కరచాలనం చేస్తున్న గవర్నర్





పతకాలు అందుకున్నవారితో సీఎం స్టాలిన్, సీఎస్ మురుగానందం

పతకాల ప్రదానం...

అన్ని దళాల కవాతు ప్రదర్శన ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి స్టాలిన్ ధైర్య సాహసోపేతాలు ప్రదర్శించినవారికి అన్నా శౌర్యపతకాలు, మతసామరస్యతా అవార్డు, నారాయణస్వామి స్మారక అవార్డు ప్రదానం చేశారు. అగ్నిమాపక శాఖలో ధైర్యసాహసాలను ప్రదర్శించిన వెట్రివేల్‌కు అన్నా పతకాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ అందించారు. గత యేడాది నవంబర్ 12న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అడయార్ వాగులో కొట్టుకుపోతుండగా కాపాడిన వెట్రివేల్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. రామనాథపురం ప్రాంతానికి చెందిన అమీర్ అమ్‌షాకు కోట్టై అమీర్ మతసామరస్యతా అవార్డు సహా రూ.5లక్షల నగదు అందజేశారు. రామనాథపురం వెళ్ళిపట్టినంకు చెందిన ఎస్ఏ అమీర్ అమ్‌షా వెయ్యికి పైగా అనాథ మృతదేహాలకు సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించారు. కొవిడ్ సమయంలో మరణించిన 200 మందికి అంత్యక్రియలు చేయడంతో పాటు లాక్‌డౌన్ బాధితులు సుమారు 700 మంది నిత్యావసర సరకులు, ఆహార పొట్లాలను అందజేశారు. విశిష్ట సమాజ సేవలకుగాను ఆయనకు మతసామరస్యతా అవార్డుకు ఎంపిక చేశారు. అదేవిధంగా తేని ప్రాంతానికి చెందిన ఆదర్శ రైతు ఆర్ మురుగవేల్‌కు నారాయణస్వామి నాయుడు వరి ఉత్పత్తి సామర్థ్య అవార్డును అందజేశారు. ప్రజలకు అత్యుత్తమ సేవలందించినందుకుగాను మదురై నగర పోలీసుస్టేషన్‌కు ప్రథమ బహుమతి ట్రోఫీ అందజేశారు. తిరుప్పూరు నగర పోలీసుస్టేషన్‌కు ద్వితీయ బహుమతి, తిరువళ్లూరు జిల్లా పోలీసుస్టేషన్‌కు తృతీయ బహుమతి ట్రోఫీలను పంపిణీ చేశారు. కల్తీసారా నిరోధక చర్యలకుగాను విల్లుపురం సెంట్రల్ ఇంటెలిజెన్స్ విభాగం సబ్‌ఇన్‌స్పెక్టర్ చిన్నకామన్, విల్లుపురం తాలూకా శాంతి భద్రతల విభాగం హెడ్‌కానిస్టేబుల్ కె.మహామార్క్స్, తురైయూరు ఎక్సైజ్ విభాగం హెడ్‌కానిస్టేబుల్ కే కార్తీక్, సేలం సాయుధ దళం కానిస్టేబుళ్లు కే శివా, పూమాలైకి గాంధీ స్మారక పోలీసు పతకాలను స్టాలిన్ ప్రదానం చేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు...

ఈ కార్యక్రమం అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చివరగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాల ఊరేగింపు ప్రారంభమైంది. మొదట సమాచార శాఖ శకటం, పోలీసు శాఖ సహకార, మహిళా సంక్షేమ శాఖ, ప్రజారోగ్యశాఖ, అగ్నిమాపక శాఖలకు చెందిన శకటాలు వరుసగా ఊరేగించారు. ఈ వేడుకల్లో స్పీకర్ అప్పావు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి , వివిధ దేశాలకు చెందిన రాయబారులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న గవర్నర్, ముఖ్యమంత్రి

'టంగ్‌స్టన్' వ్యతిరేక ఉద్యమకారులపై కేసుల రద్దు



టంగ్‌స్టన్ తవ్వకాల రద్దు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినందుకుగాను తన సన్మాన సభలో మాట్లాడుతున్న సీఎం స్టాలిన్

చెన్నై, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): టంగ్‌స్టన్ తవ్వకాల ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఆరునెలలకు పైగా వివిధ రకాల ఆందోళనలు చేసివారిపై పోలీసులు నమోదు చేసిన అన్ని కేసులను రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మదురై జిల్లా అరిటాపట్టి, మేలూరు తదితర గ్రామాలకు చెందిన 14 సంఘాలు టంగ్‌స్టన్ వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాయి. ఆందోళనలలో పాల్గొన్న సుమారు 11600 మందిపై తల్లాకుళం, మేలూరు పోలీసుస్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరిటాపట్టి వద్ద టంగ్‌స్టన్ తవ్వకాలకు నిర్వహించిన వేలంపాటను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో అరిటాపట్టి, మేలూరు ప్రాంతాల ప్రజలు, రైతులు సంబరాలు చేసుకున్నారు. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం సాయంత్రం అరిటాపట్టి వద్ద ఏర్పాటైన సభలో సీఎంను సత్కరించారు. ఈ నేపథ్యంలో టంగ్‌స్టన్ వ్యతిరేక ఆందోళనలలో పాల్గొన్నవారిపై నమోదైన అన్ని రకాల కేసులను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదివారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేసింది.

పార్టీ పదవులు ఆశించను: తమిళి సై

ప్యారీస్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పార్టీ పదవులు తానెన్నడూ ఆశించలేదని, బీజేపీ నాయకురాలు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. సాలిగ్రామంలోని తన నివాసంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకల సందర్భంగా తమిళిసై సౌందరరాజన్ జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, సోమవారం ఢిల్లీలో ఒకే దేశం, ఒకే ఎన్నికకు సంబంధించి నిర్వహించనున్న కార్యక్రమానికి తమిళనాడు నుంచి పార్టీ ప్రతినిధిగా తాను పాల్గొననున్నట్లు తెలిపారు. ఒకే దేశం, ఒకే ఎన్నికపై జరుగుతున్న ప్రచారంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివేదిక పరిశీలిస్తే దానివల్ల దేశానికి ఎంత మేలు జరుగుతుందో అర్థమవుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్నారని, ఆ పదవిని తాను ఆశించలేదన్నారు. తాను పార్టీలో సాధారణ సభ్యురాలిగా ఉండటానికే ఇష్టపడతానని తమిళిసై స్పష్టంచేశారు.

వేంగైవయల్‌పై సిట్ వేయాలి : విజయ్

చెన్నై, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పుదుకోట జిల్లా వేంగైవయల్ గ్రామంలో నీటితొట్టెలో మానవ వ్యర్థాలను కలిపిన కేసులో సీబీసీఐడీ దాఖలు చేసిన ఛార్జిషీటులో అందరికీ అనుమానాలుండటంతో ఆ కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి సమగ్రంగా విచారణ జరపాలని తమిళగ వెట్రి కళగం నాయకుడు, సినీ నటుడు విజయ్ డిమాండ్ చేశారు. వేంగైవయల్ సంఘటనకు సుదర్శన్, ముత్తుకృష్ణన్, మురళిరాజా అనే వారు కారణమంటూ పోలీసులు రెండేళ్ల తర్వాత ఛార్జిషీటు దాఖలు చేయడం అనుమానాలకు తావిచ్చే విధంగా ఉందన్నారు. ఈ పరిస్థితులలో హైకోర్టు జోక్యం చేసుకుని సీనియర్ ఐపీఎస్ అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా విచారణ జరపాలని పార్టీ తరపున విజయ్ డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా వచ్చే యేడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా 120కిపైగా జిల్లా శాఖలు ఏర్పాటు చేసిన టీవీకే నేత విజయ్ సోమవారం నుంచి కొత్త కార్యవర్గ సభ్యులు, నేతలతో పార్టీ ప్రధాన కార్యాలయంలో చర్చలు జరుపనున్నారు.

రెండు లారీల ఢీ : నలుగురి మృతి

ముగ్గురికి గాయాలు

అడయార్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కృష్ణగిరి జిల్లాలో ఆదివారం రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. మహారాష్ట్ర నుంచి ఉల్లిపాయల లోడుతో కోయంబేడు మార్కెట్‌కు లారీ బయలుదేరింది. ఈ లారీ కృష్ణగిరి-చెన్నై జాతీయ రహదారిలో అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొని... ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అరుల్ జ్యోతి (32), మణికంఠన్ (42), నారాయణన్ (45) ఘటనా స్థలంలో ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన బదామి (40)ని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయాడు. ఖాదర్, విజయ్, రాజేష్ అనే వారు గాయపడ్డారు. ఈ ప్రమాదంపై బర్గూర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. కాగా, క్షతగాత్రులను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు.

అజిత్‌కు అభినందనల వెల్లువ



అడయార్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ నటుడు అజిత్ కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం 'పద్మభూషణ్' ప్రకటించిన నేపథ్యంలో సీఎం స్టాలిన్ సహా పలువురు అభినందనలు తెలిపారు. అజిత్‌తో పాటు సినీ నటి శోభనను కూడా అభి నందించిన సీఎం 'మీరు మీ సంబంధిత రంగాల్లో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని, తమిళనాడు రాష్ట్రం గర్వపడేలా చేయాలని కోరుకుంటున్నాను' అని ఆయన ట్వీట్ లో పేర్కొన్నారు. అదే విధంగా ప్రముఖ నటులు రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్, పార్తిబన్, విశాల్, శివకార్తికేయన్, నడిగర్ సంఘం, తమిళ సినీ నిర్మాతల మండలితో పాటు అనేక మంది హీరోలు పద్మభూషణ్ అవార్డు గ్రహీతలను అభినందిస్తూ ట్వీట్స్ చేశారు. కాగా అజిత్ కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం 'పద్మభూషణ్' ప్రకటించడంతో ఈ అవార్డు పొందిన తమిళ చిత్రపరిశ్రమకు చెందిన నలుగురు అగ్రహీరోల జాబితాలో అజిత్ కూడా చేరారు. 'రాష్ట్రానికి 'ఆర్ట్' విభాగంలో ఇప్పటివరకు సుమారుగా 40 వరకు పద్మభూషణ్ అవార్డులు వచ్చాయి. అయితే, ఈ పురస్కారాలు పొందిన సినీ హీరోల్లో లెజెండరీ నటుడు దివంగత శివాజీ గణేశన్, సూపర్‌స్టార్ రజనీకాంత్, ఉలగ నాయగన్ కమల్ హాసన్, పురట్చి కలైంజర్ విజయకాంత్ ఉన్నారు. ఇపుడు హీరో అజిత్ కుమార్ వారి సరసన చేశారు. ఇదికాకుండా, రాష్ట్ర ప్రభుత్వం తరపున 2000లో కలైమామణి అవార్డు, 2006లో ఎంజీఆర్ అవార్డు, మూడుసార్లు ఉత్తమ నటుడు అవార్డులను హీరో అజిత్ కుమార్ అందుకున్నారు.

డాక్టర్ చెరియన్ మృతికి స్టాలిన్ సంతాపం



డాక్టర్ చెరియన్ (ఫైల్‌ఫొటో)

చెన్నై, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన ప్రముఖ హృద్రోగ చికిత్సా నిపుణుడు, ఫ్రాంటియర్ లైఫ్‌లైన్ ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ కేఎం చెరియన్ (82) మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. వృద్ధాప్య సమస్యలకు తోడు అనారోగ్యంతో బెంగళూరులోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చెరియన్ ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఈ వార్త తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యానని, భారతదేశంలోనే మొదటిసారిగా పెరంబూరు రైల్వే ఆస్పత్రిలో బైపాస్ సర్జరీ చేసి చరిత్ర సృష్టించిన ఆయన మెదడు నిర్జీవమైనవారి అవయవాల ద్వారా ప్రత్యేకించి గుండె మార్పిడి చికిత్స చేయడంలో పేరు ప్రఖ్యాతులుగడించారు. ఇంతటి కీర్తిని సంతరించుకున్న డాక్టర్ చెరియన్ మృతి వైద్యరంగానికి తీరని లోటని స్టాలిన్ సంతాప సందేశంలో పేర్కొన్నారు. డాక్టర్ చెరియన్ మృతికి ప్రధాని మోదీ కూడా ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ సందేశం వెలువరించారు.

వీనులవిందుగా త్యాగరాజ సంకీర్తనార్చన



కార్యక్రమానికి హాజరైన సంగీతాభిమానులు



మల్లాది అనూష బృందాన్ని సత్కరిస్తున్న వేదవిజ్ఞానవేదిక, శ్రీవాణి సంస్థ నిర్వాహకులు

వేళచ్చేరి జనవరి 26 (ఆంధ్రజ్యోతి) ఆంధ్రా క్లబ్‌లోని గోదావరి హాలులో మల్లాది అనూష బృందం త్యాగరాజ స్వామి కీర్తనాలపన ఆహూతులను మైమరపించింది. నగరంలోని 'వేద విజ్ఞాన వేదిక, శ్రీ సిటీ వారి సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంస్థ 'శ్రీవాణి' సంయుక్త నిర్వహణలో ఆదివారం ఆంధ్రా క్లబ్ లోని గోదావరి హాలులో మల్లాది అనూష బృందం చేసిన 'శ్రీ త్యాగరాజ సంకీర్తనార్చన' శ్రోతలకు శ్రవణానందం కలిగించాయి. వేద విజ్ఞాన వేదిక కార్యదర్శి కందనూరి మధు స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. వేద విజ్ఞాన వేదిక అధ్యక్షులు జేకే రెడ్డి శ్లోకాలు, పద్యాలు పాడి ఆకట్టుకున్నారు. అనంతరం మల్లాది అనూష బృందాన్ని సభకు పరిచయం చేశారు. అనూష ఆరేళ్ల వయసులోనే సంగీత శిక్షణ ప్రారంభించి వేయికి పైగా కచేరీలు చేసిన ఘనత సాధించిందని, 'కళాంజలి' యువ పురస్కారగ్రహీత అని వివరించారు. స్టూడెంట్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకొన్న సాయిశివ శ్రవణ్ అనేక సంగీత కార్యక్రమాల్లో తన సంగీత ప్రతిభ చూపారని తెలిపారు. మల్లాది అనూష బృందం కలసి గానం చేసిన 'రామ కోదండరామ...', 'నగుమోము గలవాని...' కీర్తనలు శ్రోతల మన్ననలందుకున్నాయి. కృష్ణవంశి మృదంగంతో, వయొలిన్‌తో సంగీత్‌కుమార్ వాద్య సహకారం అందించారు. కార్యక్రమ నిర్వాహకులు యువ గాయక కళాకారులను ఘనంగా సత్కరించారు.

సమాచార దర్శిని

నేటినుంచి వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వీధి వ్యాపారులకు సోమవారం నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు జీసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. రోడ్డు పక్కన వ్యాపారాలను నియంత్రించేలా కొత్త గుర్తింపు కార్డులు ఇస్తున్నారు. ఇప్పటివరకు 18,398 మంది వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందజేశారు. సోమవారం నుంచి ఫిబ్రవరి 15వ తేది వరకు వార్డు కార్యాలయాల్లో వీధి వ్యాపారులకు తుదివిడత గుర్తింపు కార్డులు అందజేయనున్నట్లు జీసీసీ తెలియజేసింది.

59 ఏళ్లు నిండిన పోలీసులకు నైట్ డ్యూటీ మినహాయింపు

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ చెన్నై పోలీసు శాఖలో 59 ఏళ్లు నిండిన వారికి రాత్రి విధుల నుంచి మినహాయిస్తూ పోలీస్ కమిషనర్ అరుణ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు నగర పోలీసు శాఖ విడుదల చేసిన ప్రకటనలో... ఏడాదిలో పదవీవిరమణ చేసేవారు, 59 ఏళ్లు పైబడిన పోలీసుల నుంచి అధికారుల వరకు సీనియారిటీ, వారి అంకిత భావం పరిగణలోకి తీసుకొని రాత్రి గస్తీ నుంచి మినహాయింపు కల్పిస్తున్నట్లు నగర పోలీసు శాఖ తెలిపింది.

రేపు ఏడు మండలాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పుళల్ శుద్ధీకరణ తాగునీటి కేంద్రంలోని ప్రధాన పైపులకు మీటర్లు అమర్చనున్నారు. ఈ కారణంగా, తిరువొత్తియూర్, మనలి, మాధవరం, తండయార్‌పేట, తిరువిక నగర్, అంబత్తూర్, అన్నానగర్, ఆవడి కార్పొరేషన్ ప్రాంతాల్లో మంగళవారం తాగునీటి సరఫరా నిలిపివేయనున్నారు. ప్రజలు ముందు జాగ్రత్తగా తగిన నీరు నిల్వచేసుకోవాలని, అత్యవసర తాగునీటి సేవలకు https://cmwssb.tn.gov.in అనే వెబ్‌సైట్, 044-45674567 అనే నెంబరు సంప్రదించాలని అధికారులు తెలిపారు.

దరఖాస్తు సమర్పణ గడువు పొడిగింపు

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థుల ఉపకార వేతన దరఖాస్తు గడువు పొడిగించారు. ఇందుకోసం ఫిబ్రవరి 22వ తేది పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 9వ తరగతి నుండి ప్లస్ టూ వరకు నాలుగేళ్ల నెలకు రూ.1,000 అందజేయనున్నారు. దరఖాస్తుల సమర్పణ ఈ నెల 25వ తేదీతో ముగిసిన నేపథ్యంలో, విద్యార్థులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 29వ తేది సాయంత్రం 6 వరకు గడువు పొడిగించినట్లు పరీక్ష శాఖ ప్రకటనలో తెలిపింది.

నేటినుంచి సాతనూర్ డ్యాం నీటి విడుదల

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తిరువణ్ణామలై జిల్లాలోని సాతనూర్ డ్యాం నుంచి కుడి, ఎడమ కాలువల ద్వారా నీరు విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు జలవనరుల శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి విడుదల చేసిన ప్రకటనలో... సీఎం ఆదేశాలతో సోమవారం నుంచి మార్చి 17వ తేది వరకు సాగు నీరు విడుదల చేయనున్నామని ఆయన తెలిపారు.

అడ్మిషన్లకు ప్రవేశ పరీక్షలు తగదు

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలు అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించకూడదని పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేష్ తెలిపారు. కోవైలో శనివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర విద్యా రంగాన్ని అభినందిస్తోందని, డ్రాపవుట్స్ తగ్గింపులో ప్రైవేటు పాఠశాలల కూడా బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కలసి విజ్ఞాన ఆధారిత సమాజానికి కృషిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఆండాళ్ ఆలయంలో సెల్‌ఫోన్ నిషేధం

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) విరుదునగర్ జిల్లా శ్రీవిల్లిపుత్తూరు ఆండాళ్ ఆలయం లోపలికి భక్తులు సెల్‌ఫోన్ తీసుకెళ్లడంపై నిషేధం విధించారు. ఇప్పటికే మదురై మీనాక్షి ఆలయం, తిరుచెందూర్, పళని తదితర ఆలయాల్లోకి భక్తులు సెల్‌ఫోన్ తీసుకెళ్లడంపై నిషేధం అమలులో ఉంది. ఈ నేపథ్యంలో, ఆండాళ్ ఆలయం లోపలికి భక్తులు సెల్‌ఫోన్‌పై నిషేధం శనివారం నుంచి అమలుకు వచ్చింది. భక్తులు తమ సెల్‌ఫోన్ భద్రపరచుకొనేలా ప్రత్యేక లాకర్ గది ఏర్పాటుచేసినట్లు, అందుకు రూ.5 రుసుము వసూలుచేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

జబగర్ అలి హత్యకేసులో ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సమాజ సేవకుడు జబగర్ అలి హత్య కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఐపై సస్పెన్షన్ వేటు పడింది. తిరుమయం పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గుణశేఖర్‌ను సస్పెండ్ చేస్తూ తిరుచ్చి డీఐజీ వరుణ్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న రాళ్ల క్వారీలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జబగర్ అలీపై లారీ ఎక్కించి హత్య చేసిన విషయం తెలిసిందే.

తెలుగు లోగిళ్లలో వేడుకగా రిపబ్లిక్ డే సందడి

ప్యారీస్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవాన్ని చెన్నైలోని తెలుగు సంఘాలు, తెలుగు విద్యా సంస్థలు ఆదివారం ఘనంగా జరుపుకున్నాయి. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. వేదిక ప్రాంగణాల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సీనియర్లు, అతిథుల సన్మానాలతో సందడి చేశారు. జాతీయజెండా రూపశిల్పి పింగళి వెంకయ్య సహా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఎస్కేపీడీలో...



జార్జ్‌టౌన్‌లోని శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానం (ఎస్కేపీడీ) ప్రాంగణంలో ఎస్కేపీడీ ఛారిటీస్ నిర్వహణలోని మహిళా కళాశాల, ప్రాథమిక పాఠశాలు, మహోన్నత పాఠశాలలు, హాస్టల్స్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా భూమి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కేకే ప్రహ్లాదన్ పాల్గొని ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ట్రస్టీలు ఊటుకూరు శరత్‌కుమార్, ఎస్ఎల్ సుదర్శనం, సీఆర్ కిషోర్‌బాబు, తాతా బద్రినాథ్, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టి.నగర్ కేసరి స్కూల్లో...



కేసరి మహోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాగుల గోపాలయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి చెన్నై మెట్రో వాటర్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ టీజి వినయ్ ముఖ్య అతిథిగా హాజరైన జెండా ఆవిష్కరించారు.

అన్నాడీఎంకే ఆధ్వర్యంలో...



టి.నగర్‌లో అన్నాడీఎంకే ఎంజీఆర్ యువజన విభాగం సంయుక్త కార్యదర్శి, తెలుగు ప్రముఖుడు డాక్టర్ వి.సునీల్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యా సామగ్రి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యకళ, జయరామన్, చిన్నయ్య, పద్మనాభన్, ముస్తఫా, డాక్టర్ దేవరాజన్ సహా పార్టీ నిర్వాహకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనకదుర్గ తెలుగు పాఠశాలలో...



విల్లివాక్కంలోని కనకదుర్గ తెలుగు (ఎస్కేడీటీ) మహోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పాఠశాల, అఖిల భారత తెలుగు సమాఖ్య అధ్యక్షులు ఆచార్య సీఎంకే రెడ్డి నేతృత్వంలో ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను పాఠశాల ఉపాధ్యక్షుడు నరసింహులు ఆవిష్కరించి జెండా వందనం చేశారు. పాఠశాల కార్యదర్శి పోరూరి శ్రీనివాసరావు, కార్యనిర్వాహకులు, ఉపాధ్యక్షులు డాక్టర్ సీఎం కిషోర్, ఎస్.మహేంద్ర గుప్తా, పి.కామేశ్వరరావు, ఎం.మోహన్‌నాయుడు సహా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్కాలో...

ఆంధ్రా సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (ఆస్కా) ప్రాంగణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.సుబ్బారెడ్డి జాతీయపతాకావిష్కరణ చేశారు. సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది, ఆటో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. మేనేజింగ్ ట్రస్టీ శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి తదితర సభ్యులు, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొని జెండా వందనం చేశారు.



ఆస్కా వేడుకల్లో డాక్టర్ కె.సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు

'శివ'లో...



సదరన్ ఇండియా వైశ్య అసోషియేషన్ (శివ) ప్రాంగణంలో సంఘ అధ్యక్షుడు అజంతా డాక్టర్ కనిగెలుపుల శంకర్‌రావు నేతృత్వంలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలో విశ్వకళా సంగమ వ్యవస్థాపకులు ఊరా లక్ష్మీనరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాసవీ మాత పూజ, ప్రత్యేక ప్రార్థన అనంతరం జాతీయజెండా ఎగురవేసి అందరికి తిరుమల లడ్డూ, భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. సంయుక్త గౌరవకార్యదర్శులు ఎం.నరసింహులు, పువ్వాడ అశోక్‌కుమార్, గౌరవ కోశాధికారి పెనల రమేష్, మన్నారు ఉదయ్‌కుమార్, జీపీవీ సుబ్బారావు, వివిధ కమిటీల సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు దిండివనంలో సీఎం 'రోడ్ షో'

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): దిండివనం నగరంలో సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ రోడ్ షో ద్వారా ప్రజలను కలుసుకోనున్నారు. విల్లుపురం జిల్లాలో ముఖ్యమంత్రి స్టాలిన్ రెండు రోజులు పర్యటించనున్నారు. అందుకోసం నగరం నుంచి విల్లుపురం చేరుకోనున్న సీఎంకు జిల్లా సరిహద్దులో డీఎంకే పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలుకనున్నారు. అక్కడి నుంచి దిండివనం ఫ్లై ఓవర్ మార్గంగా వ్యాన్‌లో వెళ్లనున్న సీఎం, ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకోనున్నారు. అనంతరం కల్యాణ మండపంలో జరిగే డీఎంకే నేతల సమావేశంలో సీఎం పాల్గొననున్నారు. సమావేశం అనంతరం విల్లుపురం టూరిస్ట్ బంగ్లాలో సీఎం రాత్రి బసచేయనున్నారు. 28వ తేది ఉదయం 9 గంటలకు విల్లుపురం జానకిపురం బైపాస్ రోడ్డు సమీపంలో రూ.4 కోట్లతో నిర్మించిన దివంగత మాజీ మంత్రి గోవిందస్వామి స్మారక కేంద్రం, రూ.5.70 కోట్లతో నిర్మించిన 21మంది సామాజిక న్యాయపోరాట యోధుల మణిమండపాన్ని సీఎం ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు మంత్రి పొన్ముడి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

టాస్మాక్ దుకాణంలో చోరీ



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

తిరుత్తణి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తిరుత్తణి సమీపంలో ఉన్న టాస్మాక్ దుకాణంలో చోరీ చేసిన నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. కార్తికేయపురం చెరువు సమీపంలో రెండు టాస్మాక్ దుకాణాలున్నాయి. శనివారం రాత్రి 10 గంటలకు సిబ్బంది యధావిధిగా దుకాణాలు మూసి వెళ్లారు. అర్ధరాత్రి వేళ గస్తీ తిరిగే పోలీసులు దుకాణంలో గోడకు రంధ్రం వేసి ఉండడం గమనించి తిరుత్తణి డీఎస్పీ కందన్‌కు సమాచారం అందించారు. డీఎస్పీ అక్కడకు చేరుకొని, టాస్మాక్ దుకాణ సూపర్‌వైజర్లను పిలిపించి తలుపు తీసి లోనికి వెళ్లి పరిశీలించారు. దుకాణంలో రూ.5 వేల విలువైన మద్యం, రూ.17 వేల నగదు అదృశ్యమైందని పోలీసులకు తెలిపారు. దుకాణంలో సీసీ కెమెరాలు సరిగా పనిచేయకపోవడంతో సిబ్బందిని పోలీసులు హెచ్చరించి, చోరీకి పాల్పడిన వారి కోసం గాలిస్తున్నారు.

కొనసాగుతున్న లంక దాడులు

- 23 మంది జాలర్ల అరెస్టు

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): శ్రీలంక నావికాదళం దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా, చేపల వేటకు వెళ్లిన 33 మంది రామేశ్వరం జాలర్లను సరిహద్దు దాటి చేపలు పడుతున్నారంటూ అరెస్ట్ చేసింది. రామేశ్వరానికి చెందిన జాలర్లు ధనుష్కోటి-జాఫ్నా మధ్య శనివారం అర్ధరాత్రి చేపలు పడుతుండగా గస్తీ పడవల్లో వచ్చిన శ్రీలంక నావికా దళం సరిహద్దులు దాటారంటూ రెండు ఫైబర్ పడవలు సహా 18 మంది జాలర్లను అరెస్ట్ చేసింది. అలాగే, ఆదివారం తెల్లవారుజామున మరో ఫైబర్ పడవలో 15 మంది జాలర్లను లంక నావికాదళం అరెస్ట్ చేసింది. ఒకే రోజు 33 మంది జాలర్లు అరెస్ట్ కావడంతో వారి కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయి. శ్రీలంక జైళ్లలో ఉన్న జాలర్లను, ఆ దేశం స్వాధీనం చేసుకున్న పడవలు విడిపించడంతో పాటు భవిష్యత్తులో లంక నావికా దళం ఇలాంటి చర్యలు పాల్పడకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్ర జాలర్ల సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

ఎంటీసీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న అతిథులు, నిర్వాహకులు

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ చెన్నై ట్రాఫిక్ పోలీసు, మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఎంటీసీ), రాధాత్రి నేత్రాలయం సంయుక్తం ఆధ్వర్యంలో శనివారం ఎంటీసీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. అడయార్ శాస్త్రి నగర్‌లోని ఎంటీసీ డిపో ప్రాంగణంలో జరిగిన ఈ శిబిరాన్ని లోక్‌పాల్ మాజీ సభ్యులు, మాజీ డీజీపీ అర్చన రామచంద్రన్ ప్రారంభించారు. కార్యక్రమంలో అడయార్ డీసీపీ ఎస్.మేఘలీనా ఐడెన్, రాధాత్రి నేత్రాలయ మెడికల్ డైరెక్టర్ డా.వసుమతి వేదాంతం, అడయార్ ట్రాఫిక్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ కె.భాస్కరన్, ఇన్స్‌పెక్టర్ సి.మురుగన్, ఎంటీసీ సేఫ్టీ మేనేజర్ వి.వరదరాజన్, అడయార్ డిపో మేనేజర్ సి.కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోదాములో అగ్నిప్రమాదం

ప్యారీస్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక తిరువత్తియూర్ బేసిన్‌రోడ్డులో ఉన్న ఓ గోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో రెండు కార్లు మంటల్లో కాలిపోయాయి. రాజ్‌కుమార్ నిర్వహిస్తున్న ఈ గోదాములో కొత్తకార్లను పార్కింగ్ చేస్తుంటారు. మరోవైపు పాత పేపర్లు, ప్లాస్టిక్ వస్తువులను ప్యాకింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఈ గోదాములో హఠాత్తుగా అగ్నిప్రమాదం సంభవించగా, సెక్యూరిటీ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు 2గంటల పాటు శ్రమించి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో రెండు కొత్తకార్లు, పేపర్లు, ప్లాస్టిక్ వస్తువులు దగ్ధమయ్యాయి.

పార్టీ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు



బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఆ పార్టీ నేత, నటుడు శరత్‌కుమార్ - సత్యమూర్తి భవన్ వద్ద టీఎన్‌సీసీ నేతలు సెల్వపెరుంతగై, తిరునావుక్కరసర్, కేవీ తంగబాలు తదితరులు - టీఎంసీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నేత జీకే వాసన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెన్నై, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రధాన రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద ఆ పార్టీ నేతల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాయపేటలోని టీఎన్‌సీసీ ప్రధాన కార్యాలయం సత్యమూర్తి భవన్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సెల్వపెరుంతగై జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టీఎన్‌సీసీ మాజీ అధ్యక్షులు కేవీ తంగబాలు, ఎస్ తిరునావుక్కరసర్, కృష్ణసామి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

టి.నగర్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినం సందర్భంగా పార్టీ నేత, సినీనటుడు శరత్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీజేపీ కేంద్ర కమిటీ సభ్యురాలు, నటి ఖుష్బూ, పార్టీ నాయకులు ఎం.చక్రవర్తి, హెచ్‌వీ హండే, ప్రమీలాసంపత్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎంసీ కార్యాలయంలో...

తమిళ మానిల కాంగ్రెస్ (టీఎంసీ) కార్యాలయంలో ఎంపీ జీకే వాసన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు జీఆర్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్ రాణికృష్ణన్. పార్టీ ఉపాధ్యక్షుడు వీబీ జవహర్‌బాబు జిల్లా శాఖ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో...

టి.నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కమిటీ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల సందర్భంగా పార్టీ సీనియర్ నేత నల్లకన్ను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ నేతలు ముత్తరసన్ తదితరులు పాల్గొన్నారు. ఇదే విధంగా కోయంబేడులోని డీపీఐ కార్యాలయంలో, కొరట్టూరులోని తమిళగవెట్రికళగం జిల్లా శాఖ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు



పురస్కారాలు అందజేస్తున్న కలెక్టర్ సుబ్బులక్ష్మి

వేలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం వైభవంగా జరిగింది. జిల్లా కలెక్టర్ సుబ్బులక్ష్మి పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పలు శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ పురస్కారాలు అందజేశారు. అనంతరం సేనూరు పంచాయతీలో జరిగిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక చెల్లియమ్మన్ ఆలయంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనం కలెక్టర్ పాల్గొన్నారు.

ఎంసీటీబీసీలో ప్రత్యేక ప్రార్థన



వెపేరి తెలుగు బాప్టిస్ట్ సంఘంలో పాస్టర్ రాజేంద్రప్రసాద్, పోతల ప్రభుదాస్ తదితరుల జెండా వందనం

ప్యారీస్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్ సమీపంలోని వెపేరి హైరోడ్డులో ఉన్న మద్రాసు సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ సంఘం (ఎంసీటీబీసీ) ప్రాంగణంలో కాపరి రెవ.డా.ఎస్ రాజేంద్రప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రెవ.ఎంపీ ప్రసన్నకుమార్, కార్యదర్శి పోతల ప్రభుదాస్, అధ్యక్షులు జి.రామయ్య, కోశాధికారి ఐ.మార్క్, విశ్వ, రాజా తదితర దైవజనులు, స్త్రీల సమాజం నిర్వాహకులు పాల్గొని, జెండా వందనం చేశారు. భారత దేశం సుభిక్షంగా ఉండాలని పాస్టర్ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమం నిర్వహించారు.

కువైట్‌లో మృతిచెందిన వారి కుటుంబాలకు సీఎం ఆర్థికసాయం

ప్యారీస్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కువైట్‌లో డ్రైవర్లుగా పనిచేస్తూ ఇటీవల మరణించిన కడలూరుకు చెందిన మహ్మద్ జునైద్, మహ్మద్ యాసిన్ కుటుంబాలకు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తలా రూ.5లక్షలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.. ఈ మేరకు సచివాలయం ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో, కడలూరు జిల్లా విరుదాచలం సమీపంలోని మంగళంపేట గ్రామానికి చెందిన మహ్మద్ జునైద్, మహ్మద్ యాసిన్‌లు కువైట్‌లో డ్రైవర్లుగా పనిచేసేవారు. గత 19వ తేదీ వారిద్దరూ మృతిచెందారు. వారి అంత్యక్రియలు ఈ నెల 22న కువైట్‌లోనే నిర్వహించడంపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు, బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు, బాధిత కుటుంబాలకు తలా రూ.5లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.

ఈరోడ్ ఉప ఎన్నికకు అదనంగా 568 ఈవీఎంలు

పెరంబూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఈరోడ్ ఉప ఎన్నికకు అదనంగా 568 ఈవీఎంలు కేటాయించారు. ఈరోడ్ తూర్పు నియోజకవర్గ ఉప ఎన్నిక ఫిబ్రవరి 5వ తేది జరుగనుండగా, 237 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 13న కమిషన్ వెబ్‌సైట్ ద్వారా 20 శాతం ఈవీఎంలు, కంట్రోల్ పరికరాలు, 30 శాతం వీవీ ప్యాడ్‌లు అనుసంధానం చేశారు. ప్రస్తుతం 284 ఈవీఎంలు, 284 కంట్రోల్ పరికరాలు, 308 వీవీ ప్యాడ్‌లు కేటాయించారు. ఈ క్రమంలో, ఈ ఎన్నికలో 46 మంది అభ్యర్థులు పోటీచేస్తుండడంతో, అదనంగా 568 ఈవీఎంలు కేటాయించినట్లు ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజగోపాల్ సుంకర తెలిపారు.

బీసెంట్‌నగర్ బీచ్‌లో వ్యర్థాల తొలగింపు



సముద్రతీర పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న కామాక్షి సుబ్రమణియన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న అతుల్యా సీనియర్ కేర్ వ్యవస్థాపకుడు శ్రీనివాసన్

చెన్నై, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అతుల్యా సీనియర్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30న జరుగనున్న జాతీయ పరిశుభ్రతా దినోత్సవ ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా బీసెంట్‌నగర్ బీచ్‌లో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. మద్రాస్‌స్కూల్‌ఆఫ్‌సోషియల్ వర్క్, అర్పసేర్‌సుమీత్ సంస్థకు చెందిన సుమారు 200మంది వలంటీర్లు ఈకార్యక్రమాల్లో పాల్గొని సముద్రతీరం పొడవునా టన్నులపైగా వ్యర్థాలను తొలగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 98 యేళ్ల బామ్మ కామాక్షిసుబ్రమణియన్‌ను సంస్థ నిర్వాహకులు జ్ఞాపికతో సత్కరించారు. సంస్థ వ్యవస్థాపకుడు శ్రీనివాసన్, సహవ్యవస్థాపకులు కృష్ణాకావ్య తదితరులు పాల్గొన్నారు.

వీఐటీ వర్శిటీలో గణతంత్ర వేడుకలు



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న వర్శిటీ ఛాన్సలర్ విశ్వనాథన్, హైకోర్టు న్యాయమూర్తి సుబ్రమణ్యన్

వేలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక వీఐటీ యూనివర్శిటీలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. వర్శిటీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో వర్శిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ జి.విశ్వనాథన్ పాల్గొని జాతీయ పతాకం ఎగువేశారు. వేడుకలకు ముఖ్యఅతిగా మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి మలై సుబ్రమణ్యన్ పాల్గొన్నారు. వర్శిటీ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, డా.శేఖర్ విశ్వనాథన్, వైస్, ప్రొ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్లు, లెక్చరర్లు, విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు.

అమరజీవి భవనంలో



అనిల్‌కుమార్‌రెడ్డి, గుడిమెట్ల చెన్నయ్య తదితరులు

ప్యారీస్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమరజీవి స్మారక భవనంలో కమిటీ నిర్వాహకులు, సభ్యులు పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భవన ప్రాంగణంలో కమిటీ అధ్యక్షులు కె.అనిల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సంయుక్త కార్యదర్శి ఊరా శశికళ ఆంజనేయులు జాతీయ జెండా ఎగురవేశారు. సభ్యులు డా.ఎంవీ నారాయణ గుప్తా, జేఎం నాయుడు, గుడిమెట్ల చెన్నయ్య, డా.ఏవీ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో...



తపశ్య వృద్ధాశ్రమంలో జెండా ఎగురవేస్తున్న శివకుమార్

మొగప్పేరు వెస్ట్ రెడ్డిపాళయం రోడ్డులో ఉన్న తపశ్య వృద్ధాశ్రమంలో వాసవీ క్లబ్ మొగప్పేరు ఆధ్వర్యంలో రిపబ్లిక్‌డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. క్లబ్ జిల్లా వీ502ఏ ఐపీసీ భోగనాధం శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న సీనియర్ సిటిజన్లకు అల్పాహారం, నూతన వస్త్రాలను క్లబ్ నిర్వాహకులతో కలిసి పంపిణీ చేశారు.

చెన్నపురి అన్నదాన సమాజంలో.....



విద్యార్థులకు సహాయాలు పంపిణీ చేస్తున్న పి.వెంకటేశ పెరుమాళ్, పురుషోత్తమన్ తదితరులు

చెన్నపురి అన్నదాన సమాజం ప్రాంగణంలో వాసవీ క్లబ్, సౌకార్‌పేట చెన్నై వనితా క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. క్లబ్‌ల అధ్యక్షులు పి.వెంకటేశ పెరుమాళ్, పి.వసంతలక్ష్మీ, కార్యదర్శులు పి.పార్థసారథి, పి.షాలిని, కోశాధికారి డి.ఉపేంద్రకుమార్, డి.వరలక్ష్మీల నేతృత్వంలో ఐపీసీ కేఆర్ పురుషోత్తమన్, డీపీవో హెచ్ సెంథిల్‌కుమార్‌లు జెండా ఎగురవేసి విద్యార్థులకు సహాయాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీజీ పి.వెంకటసుబ్బయ్య, జిల్లా కార్యదర్శి బండారం అనంతపద్మనాభన్, ఆర్‌సీ ఎస్వీ పద్మనాభన్, సభ్యులు సత్యమూర్తి, ప్రవీణ్, మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల వేడుకల్లో ఎమ్మెల్యే



గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే చంద్రన్

తిరుత్తణి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుత్తణి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జెండా పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చంద్రన్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకం ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు అందజేశారు. జిల్లా ప్రణాళిక కమిటీ సభ్యుడు టీఎస్ శ్యామ్ సుందర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చిదంబరం నటరాజస్వామి ఆలయ రాజగోపురంపై జాతీయ జెండాను ఎగురవేస్తున్న దీక్షితార్లు



ముదుమలై అభయారణ్యంలో జాతీయ జెండాలతో ఏనుగులపై సవారీ చేస్తున్న మావటీలు



చెన్నై వీఐటీ యూనివర్శిటీలో గణతంత్ర వేడుకల్లో వందడుగుల ఎత్తున ఏర్పాటుచేసిన జాతీయ పతాకం. (పక్క చిత్రంలో) ముఖ్యఅతిథి మాజీ డీజీపీ విజయకుమార్‌ను సత్కరిస్తున్న వర్శిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ జీవీ సెల్వం

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు



చెన్నై, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం రాజధాని నగరం అంతటా మువ్వన్నెల పతాకాలు రెపరెపలాడాయి. చెన్నైలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, న్యాయస్థానాలు, దక్షిణ రైల్వే కార్యాలయం, విశ్వవిద్యాలయాలు, సీఎండీఏ కార్యాలయం, గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ తదితర ప్రాంతాల్లో ఉన్నతాధికారులు జాతీయ పతకాలను ఆవిష్కరించి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. మద్రాసు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీరామ్ త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం కవాతు తిలకించారు. ఈ వేడుకల్లో న్యాయశాఖ మంత్రి రఘుపతి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం, డీజీపీ శంకర్‌జివాల్, పోలీసు కమిషనర్ అరుణ్, న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



చెన్నై పోర్ట్ ట్రస్టు గణతంత్ర వేడుకల్లో జెండావందనం చేస్తున్న ట్రస్టు చైర్మన్ సునీల్ పాలివాల్



'శ్రీరామచంద్ర మెడికల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్'లో పతాకావిష్కరణ చేస్తున్న వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఉమ



నుంగంబాక్కం ఇండియన్ ఆయిల్ భవన్ ఎదుట జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. అన్నాదురై



కార్పొరేషన్ కార్యాలయంలో...

జీసీసీ ప్రధాన కార్యాలయం రిప్పన్‌భవనం ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు వైభవంగా జరిగాయి. మేయర్ ఆర్.ప్రియ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మూడు రంగుల బెలూన్లను ఎగురవేశారు. కార్పొరేషన్ పాఠశాలల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల కవాతును తిలకించారు. వివిధ పాఠశాలల విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో జీసీసీ కమిషనర్ డాక్టర్ కుమారగురుబరన్, డిప్యూటీ మేయర్ మహేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన కార్పొరేషన్ ఉద్యోగులకు మేయర్ ప్రశంసాపత్రాలు అందజేశారు.



పెరంబూరు రైల్వే స్టేడియంలో పతాకావిష్కరణ చేసి సాంస్కృతిక ప్రదర్శనను వీక్షిస్తున్న దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ ఆర్ఎస్.సింగ్

దక్షిణ రైల్వే ఆధ్వర్యంలో...

పెరంబూరు రైల్వే మైదానంలో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ ఆర్ఎన్ సింగ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మద్రాసు పోర్ట్ ట్రస్టు ఆధ్వర్యంలో పోర్ట్ ట్రస్టు చైర్మన్ సునీల్‌పాలీవాల్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



రిప్పన్‌భవనం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్‌సీసీ క్యాడెట్ల కవాతు తిలకిస్తున్న మేయర్ ఆర్. ప్రియ

కళకళలాడిన కామరాజర్‌సాలై...

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరిగిన గణతంత్ర దిన వేడుకల సందర్భంగా కామరాజర్‌సాలై నగరవాసులు, విద్యార్థులతో కళకళలాడింది. త్రివిధ దళాల కవాతు, రాష్ట్ర పోలీసు శాఖ సాయుధ, అశ్వ, కమెండో దళాలు, సైబర్ నేర నిరోధక విభాగం తదితర దళాల కవాతు ప్రదర్శనను రహదారికి ఇరువైపులా నిలిచి వీక్షించారు. ప్రభుత్వ శాఖల శకటాల ఊరేగింపు, వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, విన్యాసాలు చూపరులను మైమరపించాయి.



ఎస్పీడీ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భూమి సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ ప్రహ్లాదన్







త్రివిధ దళాలు, రాష్ట్ర పోలీసు దళాల కవాతు ప్రదర్శనలు















ప్రభుత్వ శాఖల శకటాలు



విద్యార్థులు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు



మినీ ట్యాంకర్లు



భీష్మ ట్యాంక్



కేసరి స్కూలులో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న చెన్నై మెట్రోవాటర్ ఎండీ డా. టెజి వినయ్, కెన్సస్ గ్రూపు అధినేత కే నర్సారెడ్డి తదితరులు



ఎన్ఎల్‌సీ కర్మాగారం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేస్తున్న సంస్థ సీఎండీ ప్రసన్నకుమార్ మోటుపల్లి



ఆడియో రిలీజ్ దృశ్యం

మయిల్‌సామి తనయుడు హీరోగా 'యమన్ కట్టలై'

దివంగత నటుడు మయిల్‌సామి తనయుడు అన్బు హీరోగా 'యమన్ కట్టలై' అనే మూవీ తెరకెక్కింది. వచ్చే నెలలో విడుదలకు సిద్ధమైన ఈ చిత్రానికి ఎస్.రాజశేఖర్ దర్శకత్వం వహించగా, హీరోయిన్‌గా చంద్రిక, ఇతర పాత్రల్లో అర్జునన్, ఆర్.సుందరరాజన్, నళిని, చార్లీ, వైయాపురి, పవర్‌స్టార్, అనుమోహన్, మదన్‌బాబు, సంగిలి మురుగన్, కరాటే రాజా తదితరులు నటించారు. 'గుండాన్ సట్టి' మూవీ తర్వాత చెల్లమ్మాళ్ మూవీస్ పతాకంపై డాక్టర్ ఎస్.ఏ.కార్తికేయన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ఆడియో, ట్రైలర్‌ను నగరంలో తాజాగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి విరుగంబాక్కం అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే విరుగై రవి, సినీ పీఆర్వోల సంఘం అధ్యక్షుడు విజయమురళి, స్టంట్స్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, నటుడు జాగ్వార్ తంగం, హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు, ఇతర సినీ ప్రముఖులు పాల్గొని, ఆడియో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా విజయ మురళి మాట్లాడుతూ, 'ప్రతి యేటా దాదాపుగా 250 వరకు సినిమాలు విడుదలవుతున్నాయి. వాటిలో కేవలం 20 నుంచి 25 చిత్రాలు మాత్రమే పెద్ద హీరోల చిత్రాలుంటాయి. మిగిలిన 225 చిత్రాలు చిన్న బడ్జెట్ చిత్రాలు. ఇలాంటి చిన్నబడ్జెట్ మూవీనే ఇది. దీన్ని మీడియా ప్రోత్సహించాలి. పదికాలాల పాటు ఫెఫ్సీ కార్మికులతో పాటు అనేక మందికి ఉపాధి లభిస్తుంది' అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే విరుగై రవి మాట్లాడుతూ, 'ప్రతి చోటా ఏదో ఒక సమస్య ఉంటుంది. దానిని కూర్చొని చర్చించుకుని పరిష్కరించుకోవాలి. ఇలాంటి వేదికలపై ఆవేశంతో మాట్లాడుకోవడం సమంజసం కాదు. దర్శకుడు మిష్కిన్ చేసిన వ్యాఖ్యలను పలువురు దర్శకులు ఖండిస్తున్నారు. కానీ, మిష్కిన్ అలా ఎందుకు మాట్లాడారో ముందు తెలుసుకోవాలి. అతనితో మాట్లాడాలి. ప్రతి ఒక్కరూ సభా మర్యాద పాటించాలి. రాజకీయాల్లో కూడా వయసుతో నిమిత్తం లేకుండా గౌరవం ఇస్తారు. దీనికి కారణం... ఆ వ్యక్తి ఉండే స్థాయి. కానీ, సినిమాలో అలా కాదు. ప్రతి ఒక్కరూ సమానమే. అందరూ కలిసి పనిచేస్తేనే ఒక చిత్రం బాగా వస్తుంది. కలిసికట్టుగా ముందుకుసాగాలి' అని సూచించారు. హీరో అన్బు మాట్లాడుతూ, 'భౌతికంగా మా నాన్న లేకపోయినప్పటికీ పరిశ్రమలో తండ్రి సమానులైన అనేక మంది ఉన్నారు. వారందరి సహాయ సహకారంతో ముందుకు సాగుతాను. మీడియా ఆదరించాలి. జాగ్వార్ తంగం మాట్లాడుతూ, 'విజయకాంత్, మయిల్‌స్వామి ఇలా మంచివారంతా భౌతికంగా దూరమైపోతున్నారు. అన్బుకు మంచి భవిష్యత్ ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా అన్నారు.

తమిళ చిత్రజ్యోతి

సంగీతంపై శ్రద్ధతో పిల్లలను నిర్లక్ష్యం చేశా

● ఇళయరాజా

తన కుమార్తె భవతారణి తొలి వర్ధంతిని పురస్కరించుకుని ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా తన మనసులోని బాధ వ్యక్తం చేశారు. సంగీతంపై శ్రద్ధ చూపించడంతో తన పిల్లల సంరక్షణ విస్మరించానని ఆవేదన వ్యక్తం చేశారు. గత యేడాది జనవరి 25న ఇళయరాజా ఏకైక కుమార్తె భవతారణి క్యాన్సర్ తో మృతి చెందారు. దీంతో ఈ నెల 25వ తేదీన ఇళయరాజా ఒక ఆడియో విడుదల చేశారు. అందులో.. 'భవతారణి మమ్మలను విడిచి భౌతికంగా దూరమైన తర్వాతే ఆమెపట్ల మాకున్న ప్రేమ స్పష్టంగా తెలిసింది. దీనికి కారణం... నా శ్రద్ధ అంతా సంగీతంపై ఉండటంతో నా పిల్లల సంరక్షణ పట్టించుకోలేదు. ఆమె లేనిలోటు ఇప్పుడు నాకర్థమవుతుంది. ఇలాంటి వేదన నుంచి ప్రజలను ఓదార్చేది నా సంగీతమని అనుకోవడం నాకు కొంత ఊరటనిస్తుంది. ఫిబ్రవరి 12వ తేదీ నా కుమార్తె పుట్టిన రోజు. ఆ రోజునే ఆమె స్మారకదినోత్సంగా జరుపుకోవాలని ఆ రోజున జరిగే కార్యక్రమంలో సంగీత విద్వాంసులందరూ పాల్గొనాలని కోరుతున్నాను. నా భవతారణి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు.



కుమార్తెతో ఇళయరాజా (ఫైల్‌ఫొటో)

మిమ్మల్ని దేవుళ్ళగా భావించి క్షమాపణ కోరుతున్నా

● మిష్కిన్

ఇటీవల ఓ ఆడియో రిలీజ్ ఫంక్షనులో తానుచేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడం, అనేక మంది ఫోన్లు చేసి ఖండించడంతో దర్శకుడు మిష్కిన్ దిగివచ్చి, తాను చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ కోరారు. తనను విమర్శించిన వారిని దేవుళ్ళుగా భావించి క్షమాపణ కోరుతున్నానని పేర్కొన్నారు. ఆదివారం నగరంలో జరిగిన ఒక ఆడియో రిలీజ్ ఫంక్షన్‌లో పాల్గొన్న మిష్కిన్ మాట్లాడుతూ 'బాటల్ రాధా' మూవీ ఫంక్షన్‌లో నేను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. గేయ రచయితలు తామరై, లెనిన్ భారతి, దర్శకురాలు లక్ష్మీ రామకృష్ణన్, నటుడు అరుల్‌దాస్ తదితరులు ఘాటైన పదజాలంతో విమర్శించారు. వారందరికీ క్షమాపణలు చెబుతున్నాను. సాధారణంగా ఒక జోక్‌కు మనిషి కృత్రిమంగా నవ్వడంలేదు. సబ్ కాన్షియస్ మైండ్‌లోంచి మాత్రమే నవ్వొస్తుంది. ఆ రోజు నేను చెప్పిన జోక్‌కు వేదికపై ఉన్నవారితో పాటు మీడియా మిత్రులు కూడా నవ్వారు. ఆ సమయంలో నా మాటలు కూడా కొద్దిగా గీత దాటాయని అంగీకరిస్తాను. వేదికపై సభా మర్యాదలు పాటించాలంటూ అనేక మంది వ్యాఖ్యానించారు. నిజం చెప్పాలంటే, నేను ఒక వీధి కళాకారుడుని, ఆ రంగంలోనే కొనసాగుతున్నాను. గ్రామాల్లోప్రదర్శించే నాటకాల్లో బూతు పదాలు వాడటం లేదా. గతంలో 'ఇరుట్టు అరైయిల్ మురట్టు కుత్తు' అనే టైటిల్‌లో అసభ్యత లేదా? ఇపుడు నన్ను ప్రశ్నించిన వారంతా అపుడు ఏమయ్యారు. నేను సినిమాను, ప్రజలను ప్రేమిస్తూనే ఉంటాను. మిమ్మలను దేవుళ్ళను చేసి బహిరంగ క్షమాపణ కోరుతున్నాను' అని పేర్కొన్నారు.



పెళ్ళి మాటెత్తగానే శృతికి ఆగ్రహం

విశ్వనటుడు కమల్ హాసన్ ముద్దుల కుమార్తె, హీరోయిన్ శృతిహాసన్ రెండుసార్లు ప్రేమలో విఫలమయ్యారు. అయితే, ఆమె వద్ద పెళ్ళి ప్రస్తావన తెస్తే మాత్రం చిర్రుబుర్రులాడుతున్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్ళి ప్రస్తావన వచ్చింది. దీనికి ఆమె సమాధానమిస్తూ, 'నాకు ప్రేమించడం ఇష్టం. ప్రేమించిన వ్యక్తితో కలిసి ప్రయాణించడం అమితమైన ఇష్టం. అయితే, ప్రేమించిన వ్యక్తినే పెళ్ళిచేసుకోవాలనే విషయంపై ఆలోచన చేయలేదు. నా పెళ్ళి గురించే ఎందుకు అడుగుతున్నారు? మీరేమైనా నా పెళ్ళి కరెంట్ బిల్లు చెల్లిస్తారా? లేదా పెళ్ళి భోజనం పెడతారా? ఈ రెండు కాకుంటే, నా పెళ్ళి ఆహ్వానపత్రికలు ముద్రించి ఇస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఇకపై పెళ్ళి గురించి ప్రశ్నలు అడగవద్దని శృతిహాసన్ కరాఖండిగా స్పష్టం చేశారు.




శృతిహాసన్











టీటీడీ ఏడీ భవనం వద్ద వేడుకలకు హాజరయ్యే అతిథులకు గుర్రంపై నుంచి క్యాడెట్ల స్వాగతం.. తిరుపతి పోలీసు పరేడ్ మైదానంలో పోలీసు, ఏఆర్ దళాలు.. పోలీసు జాగిలం విన్యాసం.. షార్ (శ్రీహరికోట)లో సీఐఎస్ఎఫ్ బలగాల విన్యాసాలు - తిరుపతిలో మూకాభినయం ప్రదర్శన

టీటీడీ ఏడీ భవనం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 36 మంది అధికారులు, 267 మంది ఉద్యోగులు, ఎస్వీబీసీలో ఏడుగురికి 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలు అందజేశారు.



టీటీడీ ఈవో శ్యామలరావు నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ

చీఫ్ ఇంజనీరు సత్యనారాయణ | పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు రవి | రవాణా, ఐటీ జీఎం శేషారెడ్డి | తిరుపతి ఎస్ఈ మనోహరం | అమ్మవారి ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్ | ఆర్-1 డిప్యూటీ ఈవో బి.భాస్కర్ | బోర్డు సెల్ డిప్యూటీ ఈవో ఎ.ప్రశాంతి

దాససాహిత్య ప్రాజెక్టు.. ఆనందతీర్థ చార్యులు | తిరుపతి ఈఈ నరసింహమూర్తి | తిరుమల ఈఈ వేణుగోపాల్ | తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జయరాం నాయక్ | డివిజనల్ ఇంజనీరు చంద్రశేఖర్ | అకౌంట్స్ చెకింగ్ స్క్వాడ్ ఆఫీసరు శ్రీలక్ష్మీదేవి | తిరుపతి ఏవీఎస్వో కళావతి | అమ్మవారి ఆలయ ఏవీఎస్వో సతీష్ | తిరుమల ఈఈ రామకోటేశ్వర రావు | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాగరాజు | ఈఈ నీరజ

సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎస్ఎం వేణుగోపాల్ | శ్రీనివాసమంగాపురం ఆలయ ఏఈవో గోపీనాథ్ | తిరుపతి ఏఈవో రవి | శ్రీవారి ఆలయ ఏఈవో దొరస్వామి | ఆయుర్వేదిక్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సుశీల | అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కరరావు | ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణ | ఎస్వీబీసీ సీనియర్ మేనేజర్ బ్రాడ్ కాస్టింగ్ కళాధర్ | సీనియర్ ఏవీ రిపోర్టరు టి.పురుషోత్తంనాయుడు | ప్రొడక్షన్ మేనేజర్ ఎం.ఉమాసంజయ్ | ఎస్వీబీసీ సోషల్ మీడియా మేనేజరు రామలక్ష్మి

తిరుపతి జేఈవో ఆఫీస్ సూపరింటెండెంట్ తారకరామ్ | నటరాజ | సీవీఎస్వో ఆఫీస్ సూపరింటెండెంట్ పద్మావతి రామమూర్తి | వెల్ఫేర్ ఆఫీస్ సూపరింటెండెంట్ కవిత | అన్నదానం క్యాంటీన్ సూపర్‌వైజర్ హేమభూషణం | దోనార్ సెల్ జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్ రెడ్డి | ఒంటిమిట్ట అర్చకుడు రాఘవాచార్యులు | తిరుచానూరు అర్చకుడు శ్రీనివాసాచార్యులు | తిరుచానూరు సీనియర్ పోటు కార్మికుడు శ్రీనివాసన్ | శ్రీవారి ఆలయ అర్చకుడు గోవిందాచార్యులు | సివిల్ అసిస్టెంట్ సర్జన్, డాక్టర్ భరత్



తిరుపతి పరేడ్ మైదానంలో..

ట్రాన్స్‌పోర్టు డీఐ జానకిరామరెడ్డి | కల్యాణకట్ట డిప్యూటీ ఈవో వెంకటయ్య | సీపీఆర్వో ఆఫీస్, ఇంద్రజ | డాక్టర్ రవిశంకర్‌కుమార్ | అమ్మవారి ఆలయ వాహన ఇన్‌స్పెక్టర్ సుభాష్‌నాయుడు



కలెక్టర్‌కు పోలీసు జాగిలం సెల్యూట్



జాతీయ పతాకానికి కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధుల సెల్యూట్



వేడుకలను తిలకిస్తున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు

'కసిరెడ్డి'కి నేతల నివాళి



తిరుపతి, జనవరి26(ఆంధ్రజ్యోతి): ఇండో-పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన ఎస్వీయూ పూర్వ విద్యార్థి కసిరెడ్డి బలరామ్ రెడ్డి విగ్రహానికి ఆదివారం పలువురు నివాళులర్పించారు. 'కసిరెడ్డి ఖలేజా' శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో విద్యార్థులు విగ్రహం చూసేందుకు ఆసక్తి చూపించారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్, పత్తిపాటి వివేక్,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆర్కే నాయుడు, తోట వాసు, రంజిత్, చిన్న, గంగాధర్ తదితర విద్యార్థి సంఘ నాయకులు పూలమాల వేసి కసిరెడ్డి సేవలను కొనియాడారు.

రూఫ్‌టాప్ సోలార్‌కు ప్రాధాన్యం

● గణతంత్ర దిన వేడుకల్లో సదరన్ డిస్కం సీఎండీ సంతోషరావు

తిరుపతి(ఆటోనగర్) జనవరి 26 : సదరన్ డిస్కం పరిధిలోని 8 జిల్లాల్లో రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తగిన ప్రాధాన్యం ఇస్తామని సదరన్ డిస్కం సీఎండీ కె.సంతోషరావు పేర్కొన్నారు. తిరుపతిలోని సదరన్ డిస్కం కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఉద్యోగులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటికే డిస్కం పరిధిలో 2,049 సర్వీసులకు సంబంధించి పనులు పూర్తయ్యాయని, తద్వారా 7,454 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. తిరుపతి సర్కిల్ పరిధిలోని నారావారిపల్లెలో ప్రయోగాత్మకంగా 25 మంది వినియోగదారులకు సోలార్ సర్వీసులను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. తిరుపతి సర్కిల్‌లో విద్యుత్ చౌర్యం నియంత్రించే డీపీఈ విభాగం ఉద్యోగులకు ప్రత్యేక ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వై.లక్ష్మీనరసయ్య, పి.అయూబ్‌ఖాన్, సీజీఎంలు రమణాదేవి, వరకుమార్, ధర్మజ్ఞాని, జానకీరామ్, కె.ఆదిశేషయ్య, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్‌నాయుడు, సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, సంస్థ జాయింట్ సెక్రటరీ గోపాలకృష్ణ, జీఎంలు ఎం.కృష్ణారెడ్డి, పి.మురళి, మురళీకుమార్, ఈఈలు, డీఈఈలు, ఏఈలు, ఏఏవోలు, పాల్గొన్నారు.



జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న సీఎండీ సంతోషరావు



తిరుమల విజన్ అమలుకు చర్యలు

●గణతంత్ర వేడుకలో టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడి

తిరుమల, జనవరి26(ఆంధ్రజ్యోతి): తిరుమల విజన్-2047 రూపకల్పనకు సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీ అధికారులకు పలు సూచనలు చేశారని టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సీఎం సూచనల మేరకు అలిపిరిలో బేస్ క్యాంప్, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, లింక్‌రోడ్డుల నిర్మాణం, నడకమార్గంలో వేలతోపాటు రామ్‌భగీచా, బాలాజీ బస్టాండ్, పాత సత్రాల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలను ఆయన వివరించారు. రథసప్తమిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహాకుంభమేళాలో నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసి శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. అత్యాధునిక యంత్రాలతో అన్నప్రసాదాలు తయారు చేసేందుకు టీవీఎస్ మోటార్ సంస్థతో ఏంఓయూ చేసుకున్నట్టు చెప్పారు. లడ్డూ, అన్నప్రసాదాల తయారీకి వినియోగించే నాణ్యమైన ముడిసరుకుల ఎంపికలో సూచనలు చేసేందుకు రిలయన్స్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

తొలుత పెరేడ్ మైదానంలో టీటీడీ ఈవో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. భద్రతా సిబ్బంది కవాతు ఆకట్టుకుంది. వివిధ విభాగాలకు చెందిన 36 మంది అధికారులు, 267 మంది ఉద్యోగులు, ఎస్వీబీసీలో ఏడుగురికి 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలను అందజేశారు. డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, డీఎల్వో వరప్రసాదరావు, సీఈ సత్యనారాయణ, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, సీపీఆర్వో రవి, అదనపు సీవీఎస్వో శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖ



కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అడ్మిన్ ఏఎస్పీ వెంకట్రావు

ఏఎస్పీ (శాంతిభద్రతలు) రవిమనోహరాచారి | ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసులు | డీఎస్పీ శ్రీలత | నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు | సైబర్ సెల్ సీఐ వినోద్‌కుమార్ | శ్రీకాళహస్తి టూటౌన్ సీఐ గోపి | వాకాడు సీఐ హుస్సేన్ బాషా | భాకరాపేట సీఐ ఇమ్రాన్ | పుత్తూరు సీఐ కె.సురేంద్ర | సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ

తిరుపతి ఈస్ట్ సీఐ రామకృష్ణ | గంజాయి టాస్క్‌ఫోర్సు సీఐ సుబ్బరాయుడు | వెల్ఫేర్ ఆర్ఐ రమణారెడ్డి | మహిళా స్టేషన్ ఎస్ఐ గిరిజ | ట్రాఫిక్ ఎస్ఐ విజయలక్ష్మి | స్పెషల్ బ్రాంచి హెచ్‌సీ తమిళ ఎనియాన్ | ఎస్పీ గన్‌మ్యాన్ మస్తాన్ | ఎస్పీ సీసీ లక్ష్మీనారాయణ | ఏఎస్పీ సీసీ రాజేష్ | తిరుపతి ఈస్ట్ కానిస్టేబుల్ పురుషోత్తం నాయుడు | అలిపిరి కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం

● ప్రతిభకు పురస్కారాలు



కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న జేసీ శుభం బన్సల్

డీఆర్వో నరసింహులు | తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ | శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవేందర్‌రెడ్డి | జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు | ఏపీఐసీసీ జోనల్ మేనేజరు చంద్రశేఖర్

ఏపీఎంఐపీ పీడీ సతీష్ | సూళ్ళూరుపేట ఆర్డీవో కిరణ్మయి | జిల్లా సహకార అధికారి లక్ష్మి

డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ | జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ దశరథరామిరెడ్డి | జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు విశ్వనాథరెడ్డి

జిల్లా మైన్స్ అధికారి బాలాజీనాయక్ | జిల్లా రిజిస్టర్ శ్రీరామ్‌కుమార్ | జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం

జిల్లా టూరిజం అధికారి జనార్దన్‌రెడ్డి | సాంఘిక సంక్షేమ శాఖ డీడీ చెన్నయ్య | ఏపీటీడీసీ ఆర్ఎం రమణ ప్రసాద్

సమాచారశాఖ జిల్లా అధికారి బాలకొండయ్య | తుడా ఈఈ రవీంద్ర | డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు

సదరన్ డిస్కం తిరుపతి ఎస్ఈ సురేంద్రనాయుడు | సర్వే ల్యాండ్స్‌రికార్డ్సు ఏడీ అరుణ్‌కుమార్ | కలెక్టరేట్ ఏవో భారతి

ప్రొటోకాల్ తహసీల్దారు కుప్పయ్య | జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ | పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్

జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు | జీఎన్ఎస్, టీజీపీ ఎస్ఈ మల్లికార్జునరెడ్డి | తిరుపతి కమిషనర్ మౌర్య